సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
SK1 one NEWS HD
సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 64 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | సోమవారం 25-05-2026

★మనం ఆ పార్టీ శ్రేణుల్ని కలుపుకొని వెళ్లాలి.

★క్షేత్ర స్థాయిలో ప్రజల విశ్వాసం కోల్పోతే తీవ్రంగా నష్టపోతామని, వారి విశ్వాసాన్ని నిలుపుకొనేలా నాయకులు పనిచేయాలని పూతలపట్టు నియోజకవర్గం కార్యకర్తలను టీడీపీ అధినేత చంద్రబాబు అప్రమత్తం చేశారు.

★మనం ఆ పార్టీ శ్రేణుల్ని కలుపుకొని వెళ్లాలి. అప్పట్లో వైసీపీ తప్పుల్ని ఎత్తి చూపడంలో విఫలమయ్యాం.

★చాలాకాలం తర్వాత పూతలపట్టు నియోజకవర్గంలో అధికారంలోకి వచ్చాం.

★దాన్ని నిలబెట్టుకునేలా నాయకులు గట్టిగా పనిచేయాలి

★కొందరు తీరు మార్చుకోవాలి. స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి అన్ని స్థానాలనూ కైవసం చేసుకోవాలి.

★ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజలకు వివరించే బాధ్యత నాయకులదే.

★పూతలపట్టు నియోజకవర్గం రాష్ట్రంలో 133వ ర్యాంకులో ఉంది.

★క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు బాధ్యతగా పనిచేస్తే స్థానం మెరుగుపడుతుంది.

### ఈ ఏడాదే 'నీవా'కు

# నీటిని తీసుకొస్తాం

**ప్రజల విశ్వాసం కోల్పోతే నష్టపోతాం**

**"క్లిష్ట సమయంలో జనసేన, బీజేపీ అండగా నిలిచాయి.**

**ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ప్రజలకు చేరువ కావాలి.**



క్షేత్ర స్థాయిలో ప్రజల విశ్వాసం కోల్పోతే తీవ్రంగా నష్టపోతామని, వారి విశ్వాసాన్ని నిలుపుకొనేలా నాయకులు పనిచేయాలని పూతలపట్టు నియోజకవర్గం కార్యకర్తలను టీడీపీ అధినేత చంద్రబాబు అప్రమత్తం చేశారు. సంజీవని ప్రజావేదిక అనంతరం 14 కండ్రిగలో ఏర్పాటు చేసిన 39వ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. "క్లిష్ట సమయంలో జనసేన, బీజేపీ అండగా నిలిచాయి. మనం ఆ పార్టీ శ్రేణుల్ని కలుపుకొని వెళ్లాలి. అప్పట్లో వైసీపీ తప్పుల్ని ఎత్తి చూపడంలో విఫలమయ్యాం. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ప్రజలకు చేరువ కావాలి. చాలాకాలం తర్వాత పూతలపట్టు నియోజకవర్గంలో అధికారం లోకి వచ్చాం. దాన్ని నిలబెట్టుకునేలా నాయకులు గట్టిగా పనిచేయాలి. కొందరు తీరు మార్చుకోవాలి. స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి అన్ని స్థానాలనూ కైవసం చేసుకోవాలి. మిగతా 2లో

### బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు నాయకులను తీర్చిదిద్దడమే ప్రశిక్షణ లక్ష్యం



❈కార్యకర్తలే బీజేపీకి అసలైన బలం: కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

❈పునాదిపాడులో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్

❈కంకిపాడు (కృష్ణా జిల్లా): పోలింగ్ బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రతి బీజేపీ కార్యకర్తను ఒక సమర్థవంతమైన నాయకుడిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా ప్రశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ గారు పేర్కొన్నారు.

కంకిపాడు (కృష్ణా జిల్లా): పోలింగ్ బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రతి బీజేపీ కార్యకర్తను ఒక సమర్థవంతమైన నాయకుడిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా ప్రశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మిగతా 2లో

### ఓటర్ లిస్ట్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి: బొత్స



⌘పార్టీ కమిటీలను సమర్థవంతంగా నియమించాలని, వైఎస్సార్‌సీపీని సంస్థాగతంగా బలమైన నిర్మాణం చేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు.


⌘ప్రతి ఓటరు పేరు తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త పడాలి.

⌘పక్క రాష్ట్రాల్లో SIR వలన పార్టీలు ఓడిపోయాయి.

పార్టీ కమిటీలను సమర్థవంతంగా నియమించాలని, వైఎస్సార్‌సీపీని సంస్థాగతంగా బలమైన నిర్మాణం చేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

### పాకిస్తాన్‌లో రైలే లక్ష్యంగా ఆత్మాహుతి దాడి.. 23 మంది మృతి!

●పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఆదివారం ఉదయం క్వెట్టా-చమన్ ఫాటక్ సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న రైలును లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు.



పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఆదివారం ఉదయం క్వెట్టా-చమన్ ఫాటక్ సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న రైలును లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. మిగతా 2లో

### ఒక మంచి ఒప్పందంపై ఇరాన్, అమెరికా సంతకాలు చేస్తాయి

●అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన ప్రకటన చేశారు.

●ఈసారి ఏకంగా ఇరాన్‌ను అమెరికా జెండా రంగులతో కప్పేశారు ట్రంప్.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన ప్రకటన చేశారు. ఈసారి ఏకంగా ఇరాన్‌ను అమెరికా జెండా రంగులతో కప్పేశారు ట్రంప్. ఇరాన్ దేశ చిత్ర పటాన్ని అమెరికా జెండా రంగులతో ఎడిట్ చేసిన చిత్రాన్ని మిగతా 2లో

### రష్యా భీకరదాడులు.. నలుగురి మృతి, 50 మందికి గాయాలు

●ఉక్రెయిన్‌పై రష్యా పెద్ద ఎత్తున దాడులు చేసింది. కొన్ని వందల డ్రోన్లు, డజన్లకొద్దీ క్షిపణులను ప్రయోగించింది.



కీవ్: ఉక్రెయిన్‌పై రష్యా పెద్ద ఎత్తున దాడులు చేసింది. కొన్ని వందల డ్రోన్లు, డజన్లకొద్దీ క్షిపణులను ప్రయోగించింది. కీవ్ నగరంతో పాటు దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మిగతా 2లో

### శ్రీవాణి, బ్రేక్ టికెట్ల అమ్మకాలపై

# ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారు

**కాషాయం ముసుగులో రాజకీయ దాడులు**

●పచ్చ పార్టీ సన్యాసుల దాడులకు భయపడను

●టీడీపీ కార్యకర్తలు పసుపు వస్త్రాలు విసర్జించి కాషాయం ధరించారు

●టీడీపీ ఎన్.టి.ఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ అట్లూరి నారాయణరావు సన్యాసులకు నాయకుడు

●పేరుకు కాషాయం.. వెనుక అంతా కసాయితనమే

●ఈ సన్యాసులు నా ఇంటి ముట్టడికి యత్నం




కాషాయం ముసుగులో కొందరు సన్యాసులను ఉసిగొల్పుతూ రాజకీయ దాడులకు పాల్పడుతున్నారని టీటీడీ మాజీ చైర్మన్, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. పచ్చ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న కొందరు సన్యాసులు మిగతా 2లో

**ఒక బిడ్డ తన తల్లి కోసం వెతికినట్లే, ఓటర్లు చివరికి మళ్లీ డీఎంకే కోసం వెతుకుతారు'**



**అందుకే విజయ్ గెలిచారు: స్టాలిన్**

**తమిళనాడులో రాజకీయం వేడెక్కింది. టీవీకే విజయ్ ప్రభుత్వంపై డీఎంకే అధినేత, మాజీ సీఎం స్టాలిన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.**

తమిళనాడులో రాజకీయం వేడెక్కింది. టీవీకే విజయ్ ప్రభుత్వంపై డీఎంకే అధినేత, మాజీ సీఎం స్టాలిన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వం పూర్తి ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తిచేయలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

### ఏఐ టూల్ తో లింక్ లో

# హస్త కళల సమాచారం

**'లేపాక్షి'కి సాంకేతిక హంగులు**

●హస్త కళారూపాల అమ్మకాల పెంపే లక్ష్యం

●తరంగా ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ రూపకల్పన

●రాష్ట్ర స్థాయి నుంచే లేపాక్షి షో రూమ్ ల పర్యవేక్షణ

●ఏ రోజుకారోజు స్టాక్, అమ్మకాల వివరాల నమోదు

●స్టాక్ పై ఎప్పటికప్పుడు అలెర్ట్స్

●ఇంటికే హస్త కళారూపాలు అందించేలా కళాక్షి వాట్సాప్ లింక్ రూపకల్పన



హస్త కళారూపాలు కేవలం వస్తువులే కాదు ఆయా ప్రాంతాల సాంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నాలు. వారసత్వ ప్రదాతలు హస్త కళాకారులు. మిగతా 2లో

### ఎబోలా'పై

# రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం!



❖కాంగో, ఉగాండా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు వైద్య పరీక్షలు చేసేలా చర్యలు

❖విశాఖ, తిరుపతి, విజయవాడ ఇంటర్నేషనల్ విమానాశ్రయాలపై ప్రత్యేక దృష్టి!

❖అన్ని జిల్లాలకు ప్రత్యేక ఆదేశాలు

ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల్లో ఎబోలా వైరస్ విస్తృతి, కేసులు, మరణాల నమోదు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. మిగతా 2లో

➤చంద్రబాబు అణచివేత చర్యలతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, నియంతలా మారిన చంద్రబాబు పోలీసు రాజ్యాన్ని నడిపిస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

➤ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతు నులుముతున్నారని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.

➤ఈ మేరకు మామిళ్లపల్లె ఘటనలపై కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరును వైఎస్ జగన్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు.

➤ 'గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం మామిళ్లపల్లెలో కాపు సామాజికవర్గానికి చెందిన రైతుల పరామర్శకు వెళ్తున్న మా పార్టీ నేతలు జోగి రమేష్, జూపూడి ప్రభాకర్, వరికూటి అశోక్‌బాబు, పీట నాగ మోహన్ కృష్ణ, అంబటి మురళి తదితర నాయకులు, కార్యకర్తలపై పోలీసుల దాడి అత్యంత హేయం.

### డాక్టర్ ఏటుకూరి ప్రసాద్

# మరణం బాధాకరం

**చంద్రబాబూ.. అంత ఫ్రస్టేషన్ ఎందుకు?: వైఎస్ జగన్**

**వావిలాల లీలా మహేశ్వరి మరణం బాధాకరం: వైఎస్ జగన్**

**ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? అంటూ వైఎస్ జగన్ నిలదీశారు.**



తాడేపల్లి: చంద్రబాబు అణచివేత చర్యలతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, నియంతలా మారిన చంద్రబాబు పోలీసు రాజ్యాన్ని నడిపిస్తున్నాం ంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతు నులుముతున్నారని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. ఈ మేరకు మామిళ్లపల్లె ఘటనలపై కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరును వైఎస్ జగన్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. 'గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం మిగతా 2లో

### చంద్రబాబుకు వైఎస్ జగన్

# భయం పట్టుకుంది



▸▸చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్ర స్థాయిలో పెరిగిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.

▸▸అందుకే చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ కోసం వైఎస్సార్సీపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

▸▸మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌పై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. మిగతా 2లో

సీమకిరణం
నంద్యాల
కర్నూలు
తెలుగు దినపత్రిక



# అ'పూర్వ స్నేహ సమ్మేళనం'

25 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు




**కర్నూలు ప్రతినిధి, మే 24, (సీమకిరణం న్యూస్):** సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల స్నేహ సమ్మేళనం శనివారం కర్నూలులోని ది సైన్ రీజెన్సీ హోటల్ లో అత్యంత ఘనంగా మరియు ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు హాజరై తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను 25 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకోవడం అందరిలో ఆనందోత్సాహాలను నింపింది. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను సన్మానించి, వారి సేవలను కొనియాడారు. పాఠశాల రోజుల అనుభవాలు, సరదా సంఘటనలు, జ్ఞాపకాలను పంచుకుంటూ పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు, స్నేహపూర్వక సమావేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ స్నేహ సమ్మేళనం పాత అనుబంధాలను మరింత బలపరచడమే కాకుండా, భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు చేపట్టాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహక కమిటీ సభ్యులకు పాల్గొన్నవారు అభినందనలు తెలిపారు. "25 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసిన ఈ అరుదైన క్షణాలు జీవితాంతం మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయి" అని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# విజయనగరాన్ని క్లీన్ స్వీప్‌గా ఉంచాలి: కమీషనర్



**విజయనగరం ప్రతినిది మే24 (సీమ కిరణం న్యూస్):** విజయనగరం నగర పాలక సంస్థ కమీషనర్ బాలస్వామి ఆదేశాల మేరకు విజయనగరం పట్టణంలో ఆపరేషన్ 'క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆదివారం నగరంలోని పలు ప్రాంతాల్లో చేపట్టారు.కార్మికులు బృందాలుగా ఏర్పడి సామూహికంగా చెత్త కుప్పలను తొలగించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను, వ్యర్థ పదార్థాలను తీసి తరలించారు.దీంతో ఇప్పటి వరకు దుర్వాసన వెదజల్లే కొన్ని ప్రాంతాలకు ఉపశమనం కలిగింది. ఆపరేషన్ క్లీన్ స్వీప్ అనేది నగర పరిశుభ్రత కోసం మున్సిపల్ కమీషనర్ చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్. చెత్త, కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి నగరాన్ని శుభ్రంగా ఉంచడమే దీని లక్ష్యం.

# పశువుల అక్రమ రవాణాలో 25 మంది అరెస్టు




**విజయనగరం ప్రతినిది మే24 (సీమ కిరణం న్యూస్):** జిల్లాలో పశువుల అక్రమ రవాణా, గోవధ, జంతు హింస వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆదివారం హెచ్చరించారు.ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 11 కేసులు నమోదు చేశారు. 25 మందిని అరెస్ట్ చేశారు.12 వాహనాలు, 156 పశువులను స్వాధీనం చేసుకున్నారు.జిల్లావ్యాప్తంగా చెక్ పోస్టులు, డ్రోన్ నిఘా, మొబైల్ పట్రోలింగ్‌తో ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని చెప్పారు.ఆంధ్రప్రదేశ్‌లో గోవధ నిషేధ చట్టం మరియు జంతు హింస నిరోధక చట్టం ప్రకారం పశువుల అక్రమ రవాణా, వధ శిక్షార్హమైన నేరాలు. దీనిపై విజయనగరం పోలీసులు డ్రోన్‌లతో సహా టెక్నాలజీ వాడుతూ కఠినంగా వ్యవహరిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారి 'శ్రీలీల'కు జనసేన, టీడీపీ నాయకుల రూ. 20,000 ఆర్థిక సహాయం



**తుగ్గలి మే 24 (సీమ కిరణం న్యూస్):** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం, పెరవలి గ్రామానికి చెందిన శేఖర్-దంపతుల చిన్నారి కుమార్తె శ్రీలీల ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం ఆ చిన్నారి హైదరాబాద్‌లోని వాసవి హాస్పిటల్‌లో అత్యవసర చికిత్స పొందుతోంది ఈ విషయం తెలుసుకున్న జనసేన యువ నాయకుడు చెక్క రాజు మరియు టీడీపీ నాయకులు ఎడవెల్లి వేనన్న ఆసుపత్రికి వెళ్లి చిన్నారి శ్రీలీలను పరామర్శించారు. పాప ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య చికిత్సలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఆపదలో ఉన్న ఆ పేద కుటుంబానికి కొండంత అండగా నిలుస్తూ.. చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం,జనసేన యువ నాయకుడు చెక్క రాజు గారు రూ. 10,000/- మరియు టీడీపీ నాయకులు ఎడవెల్లి వేనన్న గారు రూ. 10,000/- చొప్పున మొత్తం రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు) తక్షణ ఆర్థిక సహాయాన్ని ఉమ్మడిగా అందజేశారు. రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో స్పందించి, తమ నియోజకవర్గ పరిధిలోని పేద కుటుంబానికి చి న్నారి శ్రీలీల త్వరగా కోలుకుని, పూర్తి ఆరోగ్యంతో మళ్లీ నవ్వుతూ ఇంటికి తిరిగి రావాలని నాయకులు ఆకాంక్షించారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం





**వెల్దుర్తి, మే 24, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో ఈ నెల 24న జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మానవత్వాన్ని చాటుతూ మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. గతంలో జనసేన పార్టీ సభ్యులుగా పనిచేసిన వెల్దుర్తికి చెందిన బి. గాబ్రియేలు, పుల్లగుమ్మి గ్రామానికి చెందిన ఎం. ఎల్లకృష్ణ ఆకాల మరణం చెందగా, వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ ఒక్కొక్కరి కుటుంబానికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.10,000 రూపాయలు అందజేయడం జరిగింది. జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ సభ్యుడు ఎన్. బాబ్జి అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ ఎప్పుడూ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన వారిని మరువకుండా వారి కుటుంబాలకు భరోసా కల్పించడం జనసేన పార్టీ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోమరాజు, అసెర్, రమణ, ఆది, చిన్న, హరి రాముడు, సూరన్న, ఖలీల్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# డోన్ ఇండోర్ స్టేడియంలో చిన్నారుల షటిల్ సందడి విజేతలకు అభినందనలు







**డోన్ టౌన్, మే 25,(సీమ కిరణం న్యూస్):** వేసవి సెలవుల సందర్భంగా డోన్ పట్టణంలోని బుగ్గన శేషారెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆదివారం చిన్నారుల కోసం నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా జరిగింది. ఈ టోర్నమెంట్‌కు ఇండోర్ మెయింటెనెన్స్ కమిటీ సభ్యుడు చైతన్య మనోరాజు స్పాన్సర్‌గా వ్యవహరించారు. మూడు విభాగాలుగా నిర్వహించిన పోటీల్లో సింగిల్స్ విభాగంలో మేఘనాథ్ విజేతగా నిలవగా శ్రీను రన్నరప్‌గా నిలిచాడు. సీనియర్ డబుల్స్ విభాగంలో సాత్విక్--లలిత్ జోడీ విజయం సాధించగా తేజేష్--యష్ దీప్ రన్నర్స్‌గా నిలిచారు. జూనియర్స్ డబుల్స్ విభాగంలో బ్రహ్మణి--సురార్చిత జంట ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా మెయింటెనెన్స్ కమిటీ సభ్యులు చైతన్య మనోరాజు, విక్రమ్, నాయక్, మాజీ కౌన్సిలర్ నాగేంద్ర మాట్లాడుతూ వేసవి సెలవుల్లో చిన్నారులు ప్రతిరోజూ ఇండోర్ స్టేడియంకు వచ్చి క్రమశిక్షణతో సాధన చేయడం అభినందనీయమన్నారు. టోర్నమెంట్ ద్వారా పిల్లల ఆటతీరు మరింత మెరుగుపడిందని, పాఠశాలలు ప్రారంభమైన తర్వాత కూడా శని, ఆదివారాలలో క్రీడలను కొనసాగించాలని సూచించారు. విజేతలకు అభినందనలు తెలుపుతూ, ఈ టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారులకు మెడల్స్ తో ఉపాధ్యాయుడు సుమన్ ప్రోత్సహించినట్లు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని పోటీలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిల్లల షటిల్ కోచర్ సురేష్, సీనియర్ క్రీడాకారులు జహీర్, శివ, ఉపాధ్యాయులు సర్వజ్ఞ మూర్తి, అశోక్, డాక్టర్ ఫిజియోథెరపిస్ట్ రాజశేఖర్ రెడ్డి, క్రీడాకారుల తల్లిదండ్రులు, ఇండోర్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు ఘనంగా ప్రారంభం






ప్రపంచ స్థాయి క్రీడలకు విశాఖ వేదిక కావాలి.

ఒలింపిక్ స్థాయి క్రీడలకు

విశాఖ క్రీడాకారులు సిద్ధం కావాలి.

రాష్ట్ర ప్రభుత్వ విప్, విశాఖపట్నం పశ్చిమ ఎమ్మెల్యే

పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు).

సభాధ్యక్షత వహించి శిబిరాలను, పశ్చిమ ఎమ్మెల్యే తో

కలిసి ప్రారంభించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.

**ఉత్తరాంధ్ర ప్రతినిధి మే 24 (సీమ కిరణం న్యూస్):** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఆధ్వర్యంలో నగరంలోని విద్యార్థినీ, విద్యార్థుల లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా జీవీఎంసీ ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు (సమ్మర్ క్యాంప్స్) నిర్వహించడం అభినందనీయమని, ఈ శిక్షణా శిబిరాలలో విద్యార్థిని విద్యార్థులు క్రీడ నైపుణ్యతను పెంపొందించుకొని ఒలింపిక్ స్థాయి క్రీడలకు విశాఖ క్రీడాకారులు సిద్ధం సిద్ధం కావాలని ,ప్రపంచ స్థాయి క్రీడలకు విశాఖ వేదిక కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, విశాఖపట్నం పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) పేర్కొన్నారు. ఆదివారం స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో జీవీఎంసీ నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు పశ్చిమ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై సబ్ అధ్యక్షత వహించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య లతో కలిసి వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా శిక్షణ శిబిరాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ , పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసానికి క్రీడలను ఒక సాధనంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. గత రెండు సంవత్సరాల నుండి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు అని భార్య కారణాలవలు నిర్వహించడం జరగలేదని, ఈ సంవత్సరం జీవీఎంసీ ఎంతో బాధ్యతాయుతంగా ఈ వేసవి శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్నందుకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కు అభినందనలు తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న క్రీడా మైదానాలను సంపూర్ణంగా ఉపయోగించుకుని, నిపుణులైన కోచ్‌ల పర్యవేక్షణలో ఉచితంగా శిక్షణ ఇవ్వడం ద్వారా ఎంతోమంది ప్రతిభావంతులైన అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను కేవలం చదువుకే పరిమితం చేయకుండా, వారి ఆసక్తి మేరకు క్రీడల్లో ప్రోత్సహించాలని కోరారు. వారికి సమ్మర్ క్యాంపులు చాలా దోహదపడతాయన్నారు. ముఖ్యంగా విశాఖ మహానగరాన్ని క్రీడల హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, విశాఖ క్రీడలకు నిలయం గా, స్పోర్ట్స్ కల్చర్ సిటీగా ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ నగరంలోని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను చిన్నతనం నుంచే గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ వేసవి శిక్షణా శిబిరాలను విస్తృతంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరాలు నిర్వహించేందుకు 15 రోజుల నుండి నిరంతర కార్యాచరణ జీవీఎంసీ జరిపిందన్నారు. మే 25 నుండి నుండి ప్రారంభమైన ఈ శిబిరాలు జూన్ నెల 6 వ తేదీ వరకు పది రోజులపాటు ఉదయం 6 నుండి 8 గంటల వరకు కొనసాగుతాయని, మే 29 ,31 తేదీలలో ప్రభుత్వ సెలవులు ఉన్నందున ఆ రెండు రోజులు శిబిరాలు జరగవని అన్నారు. ఈ శిబిరాలలో 486 క్రీడా శిక్షణ నిపుణుల పర్యవేక్షణలో 12036 మంది విద్యార్థిని విద్యార్థులు 41 క్రీడాంశాలలో పాల్గొని క్రీడా శిక్షణను పొందుతారన్నారు. పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు వారికి ఒక గుడ్డు, బిస్కెట్ ప్యాకెట్, పప్పు చెక్కి, తాగునీరు ఆహారంగా అందిస్తామని, 25వ తేదీన ఒకరోజు ప్రత్యేకంగా బటర్ మిల్క్ కూడా వారికి ఏర్పాటు చేశామని, అలాగే పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరికి "టీ" షర్టు తో పాటు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్ కూడా అందించడం జరుగుతుందన్నారు. నగరంలోని అన్ని జోన్ల పరిధిలో వివిధ క్రీడాంశాలపై అనుభవజ్ఞులైన శిక్షకులతో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన క్రీడా సామాగ్రి, ప్రాథమిక వైద్య సదుపాయాలను ప్రతి శిక్షణా కేంద్రంలో అందుబాటులో ఉంచామని స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి విశాఖ నగరానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కమిషనర్ ఆకాంక్షించారు. అనంతరం వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను అత్యంత జాగ్రత్తగా ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థులకు డైట్ ను నిర్ణీత సమయానికి అందించాలని, త్రాగునీరు, మరుగుదొడ్ల, ఆరోగ్య రక్షణ సదుపాయం కల్పించాలని, శిబిరాలలో పాల్గొనడానికి కొత్తగా వచ్చినవారికి శిక్షణ శిబిరాలు వద్ద రిజిస్ట్రేషన్ ప్రక్రియ తప్పనిసరిగా జరపాలని, అందరి జోనల్ కమిషనర్లు జోనల్ స్థాయిలో ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ముగిసే వరకు బాధ్యతగా నిత్య పర్యవేక్షణ జరిపి లోపాలు లేకుండా ఉండేలా కార్యాచరణ జరపాలని అదనపు కమిషనర్ నల్లనయ్యకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం అందరూ కలిసి విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను, బాక్సింగ్, కరాటే క్రీడలను తిలకించి, 52, 46 , 32 కేజీల వెయిట్ లిఫ్టింగ్ లో మెడల్స్ సాధించిన సిహెచ్. సుదర్శన్ రావు పి .రోహిత్ ,రవీంద్రలను సత్కరించి అభినందించారు. అనంతరం క్రీడా స్ఫూర్తి కలిగించే ప్రతిజ్ఞను అందరితో చేయించారు. అనంతరం ఎమ్మెల్యే, కమిషనర్, అదనపు కమిషనర్, ఇతర అధికారులు షటిల్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు, ఇంచార్జ్ స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.అప్పలరాజు, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, సీనియర్ ఒలింపియన్, వెయిట్ లిఫ్టర్ మాణిక్యాలరావు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత సూర్యనారాయణ , ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత ఉషా, జీవీఎంసీ అధికారులు, స్పోర్ట్స్ విభాగాధికారులు, ప్రముఖ క్రీడాకారులు, కోచ్‌లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నంద్యాల
కర్నూలు
సీమకిరణం
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



## బంగారం, వెండి కాదు.. ఇప్పుడు దీనిదే హవా..

### ఆ దెబ్బకు 4 ఏళ్ల రికార్డులు బద్దలు..



ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల కారణంగా కీలకమైన సరఫరా మార్గాలు మూతపడటంతో అంతర్జాతీయ మార్కెట్లో అల్యూమినియం ధరలు గత నాలుగేళ్ల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఒకవైపు బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పడుతుంటే, పరిశ్రమలకు కీలకమైన ఈ సిల్వర్ మెటల్ మాత్రం ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది. అసలు ఈ ధరల పెరుగుదలకు కారణాలేంటి? భారత మార్కెట్‌పై దీని ప్రభావం ఎలా ఉండబోతోంది? పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ కమోడిటీ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక లోహమైన అల్యూమినియం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సరఫరా గొలుసులో అంతరాయం ఏర్పడుతుందనే భయాందోళనల మధ్య, సోమవారం అల్యూమినియం ధరలు గత నాలుగు ఏళ్లలో ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో అల్యూమినియం ధరల జోరు మామూలుగా లేదు.

లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్: మూడు నెలల బెంచ్‌మార్క్ అల్యూమినియం ధర టన్నుకు 3,544 డాలర్లను తాకింది. ఇది మార్చి 2022 తర్వాత అత్యధికం.

షాంఘై ఫ్యూచర్స్ ఎక్స్ఛేంజ్: ఇక్కడ ధరలు 3.29శాతం పెరిగి 25,310 యువాన్లకు (3,658 డాలర్లకు) చేరుకున్నాయి.

భారత మార్కెట్: మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో కిలో అల్యూమినియం ధర 3శాతం పెరిగి రూ.350.90 వద్ద ట్రేడ్ అవుతోంది.

**ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు**

ప్రపంచ అల్యూమినియం ఉత్పత్తిలో సుమారు 9శాతం వాటా కలిగిన కీలకమైన గల్ఫ్ జలమార్గం హోర్ముజ్ జలసంధి ద్వారా రవాణాకు అంతరాయం కలగడం ప్రధాన కారణం. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ వాతావరణం ఈ మార్గాన్ని ప్రమాదంలో పడేసింది. ఖతార్‌కు చెందిన ఖతాలమ్ స్మెల్టర్ తన ఉత్పత్తిని తగ్గించడం, అలాగే అల్యూమినియం బహ్రెయిన్ షిప్‌మెంట్‌లపై ఫోర్స్ మేజర్ ప్రకటించడంతో మార్కెట్ ఒక్కసారిగా వేడెక్కింది. అల్యూమినియం తయారీకి భారీగా విద్యుత్ అవసరం. యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం కలిగితే, స్మెల్టర్ల పనితీరు దెబ్బతింటుందనే ఆందోళన నెలకొంది.

**బంగారం, వెండి ధరల్లో భిన్నమైన ధోరణి**

సాధారణంగా యుద్ధ సమయాల్లో బంగారం ధరలు పెరుగుతాయి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో డాలర్ బలంగా ఉండటంతో బులియన్ మార్కెట్ ఒత్తిడికి లోనైంది. బంగారం, వెండి ధరలు దాదాపు 3.5శాతం వరకు పతనమవ్వడం గమనార్హం. ప్రస్తుతం వీజశలో బంగారం ధర రూ.1.61 లక్షల కంటే తక్కువకు పడిపోయింది.

**మున్ముందు ధరలు ఎలా ఉండవచ్చు?**

కోటక్ సెక్యూరిటీస్ నిపుణుడు అనింద్య బెనర్జీ అభిప్రాయం ప్రకారం.. మధ్యప్రాచ్యం ఏటా 65 లక్షల టన్నుల అల్యూమినియంను ఉత్పత్తి చేస్తుంది. సరఫరా గొలుసులో ఇబ్బందులు కొనసాగితే ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో అల్యూమినియం ధర టన్నుకు 3,800 డాలర్ల నుండి 4,000 డాలర్ల వరకు చేరే అవకాశం ఉంది అని ×చీ+ కమోడిటీ స్ట్రాటజిస్ట్ ఎవా మాంథే అంచనా వేశారు. నిర్మాణ రంగం, ప్యాకేజింగ్, ఆటోమొబైల్ పరిశ్రమల్లో అల్యూమినియం వాడకం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఈ ధరల పెరుగుదల ఆయా రంగాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

## ఎన్ని సంవత్సరాలు రెంట్‌కి ఉంటే.. అద్దె ఇల్లు సొంతమవుతుంది.? ఎవ్వరికీ తెలియని నిజం




అద్దెకున్న వ్యక్తులు 12 సంవత్సరాలకు పైగా అద్దె చెల్లిస్తే ఆస్తికి యజమానులుగా మారతారనేది ఒక అపోహ. అయితే, భారతీయ చట్టాల ప్రకారం, అద్దెదారుడు అద్దె చెల్లిస్తూనే ఉంటే శాశ్వత అద్దెదారుడిగా మారతారే తప్ప, ఆస్తి యాజమాని టైటిల్ డీడ్ ద్వారా మాత్రమే బదిలీ అవుతుంది. యజమాని ఆస్తి పన్ను చెల్లింపుదారుగా కొనసాగుతాడు. అద్దెకున్న వ్యక్తులు ఆస్తికి పూర్తి యజమానిగా మారగలడా? అనే ప్రశ్న అనేక మందిలో గందరగోళాన్ని సృష్టిస్తుంది. అద్దెదారులు, యజమానుల మధ్య ఆస్తి హక్కులు, బాధ్యతలు, ముఖ్యంగా దీర్ఘకాలిక అద్దెకు సంబంధించిన చట్టపరమైన అంశాలను ఇప్పుడు తెలుసుకుందామా.. అద్దెదారుడు 12 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం అద్దె చెల్లిస్తూ ఉంటే, ఆ ఆస్తి అతనికి సొంతం అవుతుందనే ఒక అపోహ ఉంది. అయితే, వాస్తవ చట్టపరమైన స్థితిని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

**అద్దెదారుడి పట్ల యజమానుల తీరు, అద్దెదారుడి సమస్యలు:**

అద్దె ఇళ్లల్లో నివసించేవారు అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. ఉదాహరణకు, 25 సంవత్సరాలకు లీజుకు ఇచ్చిన షాపులను, గడువు ముగియకముందే మూడు రోజుల్లో ఖాళీ చేయమని ఆదేశించారు. జిమ్ వంటివి దశాబ్దాలుగా అద్దెకు నడుస్తున్నప్పటికీ, కొత్త యజమానులు ఖాళీ చేయమంటే తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. దీర్ఘకాలం ఒకేచోట వ్యాపారం చేయడం వల్ల ఏర్పడిన కస్టమర్ బేస్, సెటిల్మెంట్ వదిలి వెళ్లడం అద్దెదారులకు కష్టతరం. యజమానులు రెంట్ పెంచడం లేదా సమస్యలు సృష్టించడం ద్వారా వారిని ఖాళీ చేయించే ప్రయత్నాలు చేస్తుంటారు.

**యజమానుల సమస్యలు, 12 సంవత్సరాల నిబంధన:**

అద్దెదారులకు సమస్యలు ఉన్నట్టే, యజమానులకు కూడా కొన్ని సవాళ్లు ఉంటాయి. కొందరు అద్దెదారులు దీర్ఘకాలం ఒక ఆస్తిలో నివసిస్తున్నప్పుడు, "12 ఏళ్లు దాటితే ఇది నాదే" అని వాదిస్తారు. దీనికి ఢిల్లీలోని కరోల్ బాగ్ ఉదాహరణ. అక్కడ ఒక ఆస్తిని 150 రూపాయల అద్దెకు తీసుకుని 50 సంవత్సరాలుగా ఖాళీ చేయకుండా ఉన్న సందర్భం ఉంది. హైదరాబాదులోని ఓల్డ్ సిటీలో వక్ఫ్ బోర్డు ఆస్తుల్లో కొందరు నెలకి ఐదు రూపాయల అద్దె కడుతూ 50 ఏళ్లుగా ఉంటున్నారు. ఇక్కడ కీలకమైన అంశం ఏమిటంటే, 12 సంవత్సరాల నిబంధన అద్దెదారుకు ఆస్తిపై యాజమాని హక్కులను కల్పించదు. చట్టం దృష్టిలో, మీరు "శాశ్వత అద్దెదారు"గా మాత్రమే ఉంటారు.

**చట్టపరమైన వివరణ -- యాజమాని ఎం. శాశ్వత అద్దె:**

భారతీయ చట్టం ప్రకారం, 12 సంవత్సరాలకు పైగా అద్దె చెల్లించినప్పటికీ, అద్దెదారు ఆస్తికి యజమానిగా మారడు. యజమానిని టైటిల్ డీడ్ ద్వారా నిర్ణయిస్తారు. ప్రాపర్టీ టాక్స్ ఎప్పుడూ ఆస్తి యజమాని పేరు మీదే ఉంటుంది. యజమానే దానిని చెల్లిస్తాడు. అద్దెదారుడు తన పేరు మీద ప్రాపర్టీ టాక్స్ రసీదు తెచ్చుకున్నా లేదా ఇతర బిల్లులను(ఎలక్ట్రిసిటీ, వాటర్) తన పేరు మీద మార్చుకున్నా, అది అతనికి టైటిల్ డీడ్ హక్కును ఇవ్వదు. యజమానిగా కావాలంటే, సదరు యజమాని ఆస్తిని అమ్మడానికి అంగీకరించాలి. అందుకు సంబంధించిన చట్టపరమైన పత్రాలు(అగ్రిమెంట్ ఆఫ్ సేల్, మనీ రిసీప్ట్) ఉండాలి. ఒక తెల్ల కాగితంపై యజమాని సంతకం తీసుకుని, దానిని అమ్మకం ఒప్పందంగా, డబ్బు అందుకున్న రసీదుగా చూపిస్తే తప్ప, కేవలం అద్దె చెల్లింపు ద్వారా ఆస్తి యజమాని కాలేరు. అందువల్ల, 12 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం అద్దెకు నివసించడం వల్ల ఒక వ్యక్తి "శాశ్వత అద్దెదారు"గా మారతాడే తప్ప, ఆస్తికి పూర్తి యజమానిగా మారడు. యజమాని ఆస్తిని ఖాళీ చేయించాలంటే, చట్టపరమైన ప్రక్రియను పాటించాలి, కొన్నిసార్లు అద్దెదారుకు నష్టపరిహారం చెల్లించాల్సి వస్తుంది.

## తెలుగు రాష్ట్రాలకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్.. మార్చి 11 నుంచి పరుగులు.. ఈ రూట్ ఫిక్స్..




తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త. ఏపీ, తెలంగాణలో మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రానుంది. మార్చి 11న ఈ రైలు ప్రారంభం కానుందని సమాచారం. ఇంకా అధికారికంగా ప్రకటన రానప్పటికీ.. దాదాపు ఆ రోజు నుంచి ప్రారంభం కానుందని తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల ప్రజలకు రైల్వేశాఖ శుభవార్త అందించింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల గుండా పలు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు సర్వీసులు అందిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికులకు మెరుగైన ప్రయాణం సౌకర్యం అందించేందుకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నడపాలని రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ రైలు త్వరలోనే ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ, ఏపీ మీదుగా తమిళనాడుకు ఇది వెళ్తుంది. దీని వల్ల సరమైన రైలు కనెక్టివిటీ ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ రైలు గురించి మరిన్ని వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**ఈ స్టేషన్ల మధ్య ప్రయాణం**

త్వరలో తెలుగు రాష్ట్రాలకు కొత్త అమృత్ భారత్ రైలు రానుంది. నాగర్ కోయిల్-చర్లపల్లి మధ్య ఈ రైలును ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ రైల్లో సూపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. దూర ప్రయాణికులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ట్రైన్ ప్రవేశపెడుతున్నారు. మూడు రాష్ట్రాలను ఈ రైలు కలుపుతుంది. దీంతో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కేరళ ప్రజలకు మెరుగైన రైల్వే కనెక్టివిటీ లభించనుంది. త్వరలోనే ఈ రైలు ప్రారంభం కానుండగా.. షెడ్యూల్, స్టాప్ వివరాలు ప్రారంభం తేదీకి ముందు ప్రకటించనున్నారు. తమిళనాడు, ఏపీ, తెలంగాణ మధ్య ప్రయాణించేవారికి సులభతర ప్రయాణాన్ని అందిస్తుందని రైల్వేశాఖ స్పష్టం చేసింది. ఇక చర్లపల్లి నుంచి రైలు కనెక్టివిటీని పంచనుంది.

**మార్చి 11న ప్రారంభం**

మార్చి 11న ఈ రైలును ప్రారంభించనున్నారని తెలుస్తోంది. చర్లపల్లి నుంచి బయల్దేరే ఈ రైలు... నల్లగొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట మీదుగా తమిళనాడులోకి ప్రవేశిస్తుంది. కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈ రోడ్, కోయంబత్తూర్, పాలక్కాడ్, ఎర్నాకుకలం, కొట్టాయం, కొల్లాం మీదుగా తమిళనాడుకు చేరుకుంటుంది. 1500 కిలోమీటర్ల మేర ప్రయాణించే ఈ రైలు.. 30 గంటల్లో గమ్యస్థానానికి చేరుకుంటుంది. ఇక ఈ రైలులో బయో టాయిలెట్లు, సీసీటీవీ కెమెరాలు, ఛార్జింగ్ పాయింట్లు వంటి సౌకర్యాలు ఉంటాయి. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి ముజఫర్‌పూర్, తిరువనంతపురం మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు నడుస్తున్నాయి. ఇది కూడా అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి మూడు రైళ్లు వెళ్లినట్లు అవుతుంది. సామాన్యుల కోసం ఈ రైళ్లను తీసుకొస్తున్నారు. నాన్ ఏసీ ప్రయాణికుల కోసం వీటిని ప్రవేశపెడుతున్నారు. తక్కువ ధరలో బెస్ట్ జర్నీ వీటిల్లో చేయవచ్చు. దీంతో ఈ రైళ్లకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది.

## దేవుడా.. బంగారం అంత పెరుగుతుందా.. నోస్ట్రాడమస్ జోస్యంతో ప్రపంచం షాక్..



ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తోంది. ఇలాంటి అనిశ్చిత సమయాల్లో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం, వెండి ధరలు ఊహించని విధంగా తగ్గుముఖం పట్టాయి. అటు నోస్ట్రాడమస్ ప్రవచనాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటే, ఇటు మార్కెట్ నిపుణులు మాత్రం భిన్నమైన విశ్లేషణలు చేస్తున్నారు.అసలు బంగారం ధరలు మళ్లీ ఎప్పుడు పుంజుకుంటాయి..? పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తుంది. ఇజ్రాయెల్, ఇరాన్, లెబనాన్ మధ్య దాడులు తీవ్రతరమవ్వడం, హోర్ముజ్ జలసంధి మూసివేత వంటి పరిణామాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఒత్తిడిలోకి నెట్టాయి. సాధారణంగా యుద్ధం ఉంటే బంగారం ధరలు పెరుగుతాయి. కానీ ప్రస్తుతం మార్కెట్లో సీన్ రివర్స్ అవుతోంది. బంగారం, వెండి ధరలు తగ్గుతున్నాయి. ఈ క్రమంలోనే ఫ్రెంచ్ జ్యోతిష్కుడు నోస్ట్రాడమస్ అంచనాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నోస్ట్రాడమస్ తన ప్రవచనాల్లో ఏడు నెలల యుద్ధం, రాత్రిపూట దాడుల గురించి ప్రస్తావించారు. వీటిని విశ్లేషకులు ఆధునిక డ్రోన్ దాడులకు, ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధానికి సంకేతంగా భావిస్తున్నారు. యుద్ధం కారణంగా బంగారం ధరలు విపరీతంగా పెరుగుతాయని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. 2026 నాటికి తులం బంగారం ధర రూ.4.5 లక్షలకు చేరుకోవచ్చని ఆయన అంచనా వేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇవి కేవలం ఊహాజనిత ప్రవచనాలు మాత్రమేనని, వీటికి మార్కెట్ నిర్ధారణ లేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.


**మార్కెట్లో ప్రస్తుత పరిస్థితి**

యుద్ధం ఉన్నప్పటికీ, సురక్షితమైన ఆస్తులుగా భావించే బంగారం, వెండి ధరలు ప్రస్తుతం కొత్త లాభాలను అందుకోలేక ఇబ్బంది పడుతున్నాయి. వీజశ మార్కెట్లో బంగారం ధర దాదాపు 1శాతం తగ్గి రూ.1,59,400 కనిష్ట స్థాయికి చేరింది. ఏప్రిల్ 2026 నాటి రికార్డు గరిష్టం నుండి చూస్తే దాదాపు 18శాతం తగ్గింది. కిలో వెండి ధర రూ.2.60 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇది 2026 ఆరంభంలో ఉన్న గరిష్ట స్థాయి నుండి 41శాతం పడిపోవడం గమనార్హం. స్పాట్ గోల్డ్ ఔన్సుకు 5,100 డాలర్ల కంటే తక్కువకు, వెండి 84 డాలర్ల కంటే తక్కువకు పడిపోయాయి. అమెరికా డాలర్ బలోపేతం కావడమే దీనికి ప్రధాన కారణం.

**ధరలు ఎందుకు తగ్గుతున్నాయి?**

యుద్ధ సమయంలో బంగారం పెరగాలి, కానీ అమెరికాలో ద్రవ్యోల్బణ భయాల వల్ల ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచుతుందనే అంచనాలు ఉన్నాయి. దీనివల్ల డాలర్ విలువ పెరిగి, పెట్టుబడిదారులు బంగారం వైపు కాకుండా డాలర్ వైపు మొగ్గు చూపుతున్నారు. రిద్ధిసిద్ధి బులియన్స్, ఎన్రిచ్ మనీ నిపుణుల ప్రకారం.. దీర్ఘకాలంలో బంగారం, వెండి ఇప్పటికీ బలంగానే ఉన్నాయి. బంగారం 5,000 డాలర్ల వద్ద బలమైన సపోర్ట్ ఉంది. ఒకవేళ 5,400 -- 5,600 డాలర్ల స్థాయిని దాటితే మళ్లీ కొత్త రికార్డులను సృష్టించవచ్చు. ఇక వెండి వెండి 90-95 డాలర్ల పైన స్థిరంగా కొనసాగితే, మళ్లీ 110 డాలర్ల మార్కును తాకే అవకాశం ఉంది. యుద్ధ వాతావరణం, భౌగోళిక అనిశ్చితి ఉన్న నేపథ్యంలో, ప్రస్తుత తగ్గుదల కేవలం తాత్కాలికమేనని దీర్ఘకాలికంగా బంగారం తన విలువను నిలుపుకుంటుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే నోస్ట్రాడమస్ చెప్పినట్లు లక్షల రూపాయల ధర పెరుగుతుందా లేదా అనేది వేచి చూడాలి..

## మార్చి 31 డెడ్ లైన్.. ఆలోపు ఈ పని చేయకపోతే జరిమానా కట్టాల్సిందే..



కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీపీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి వాటిల్లో పెట్టుబడులు పెడుతున్నారా.. అయితే మార్చి 31లోపు మీరు ఖచ్చితంగా ఈ పని చేయల్సిందే. లేకపోతే అకౌంట్ ఇనాక్టివ్ అవ్వడంతో పాటు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అందుకే ఈ విషయాన్ని ముందే గమనించాలి. మీరు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ పెన్షన్ సిస్టమ్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పెట్టుబడులు పెడుతున్నారా..? అయితే మీకు బిగ్ అలర్ట్. మార్చి 31వ తేదీలోపు మీరు మినిమం డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. లేకపోతే మీ అకౌంట్ ఆటోమేటిక్‌గా ఇనాక్టివ్ అవుతుంది. దీంతో మార్చి 31లోపు తప్పకుండా చెల్లించండి. ఆ తర్వాత మీరు భారీగా జరిమానాలతో పాటు అకౌంట్ కూడా ఇనాక్టివ్ అవుతుంది. ఏయే స్కీమ్‌లో మినిమం డిపాజిట్ ఎంతవరకు చెల్లించాలి..? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**పీపీఎఫ్ స్కీమ్**

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. 18 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ఎవరైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. బ్యాంకులు లేదా పోస్టాఫీసుల ద్వారా అకౌంట్ సులువుగా ఓపెన్ చేయవచ్చు. సంవత్సరానికి మినిమం రూ.500 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. లేకపోతే అకౌంట్‌ను ఇనాపరేటివ్‌గా పరిగణిస్తారు. అకౌంట్ ఆగిపోతే లోన్, విత్‌డ్రా సౌకర్యాలు ఆగిపోతాయి. ఒక్కసారి ఇనాక్టివ్ అయితే మళ్లీ యాక్టివ్ చేసుకునేందుకు ఏడాదికి రూ.50 పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది.

**సుకన్య సమృద్ధి యోజన**

ఇక ఈ పెట్టుబడి అకౌంట్ ఉన్నవారు ప్రతీ ఆర్థిక సంవత్సరంలో రూ.250 తప్పనిసరిగా జమ చేయాలి. లేకపోతే రూ.50 జరిమానా పడుతుంది. అంటే రూ.300 చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత అకౌంట్ మళ్లీ యాక్టివ్ అవుతుంది. అకౌంట్ ఇనాక్టివ్ అవ్వకుండా ఉండాలంటే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి 31లోపు మినిమం అమౌంట్ జమ చేయండి

**నేషనల్ పెన్షన్ సిస్టమ్**

ఇక నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో కనీసం ప్రతీ ఆర్థిక సంవత్సరంలో మినిమం డిపాజిట్ రూ. వెయ్యి జమ చేయాల్సి ఉంటుంది. మార్చి 31లోపు చేయకపోతే ఆ తర్వాత ఖాతా ఇనాక్టివ్ అవుతుంది. ఆ తర్వాత మళ్లీ యాక్టివేట్ చేసుకోవాలంటే రూ.100 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఇక మినిమం డిపాజిట్ వేయకపోతే ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా నిలిచిపోతాయి. ఇక కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఇతర బీమా పథకాలకు కూడా ఇవే రూల్స్ వర్తిస్తాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాల్లో లక్షల మంది ఖాతాదారులుగా ఉన్నారు. వీటి ద్వారా లక్షల మందికి ఆర్థిక, ఆరోగ్య భద్రత లభిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు కావడంతో భద్రత ఉంటుందనే కారణంతో చాలామంది ఇన్వెస్ట్ చేస్తున్నారు. తక్కువ మొత్తంలో పెట్టుబడితో వీటిని కొనసాగించవచ్చు. గరిష్టంగా ఎంతవరకైనా వీటిల్లో డబ్బులు పొదుపు చేసుకోవచ్చు. వీటిల్లో దీర్ఘకాలంలో ఆదాయం కూడా అధికంగా లభిస్తుంది.

## బంగారం ధరలు మరింత చౌక.. త్వరలో మరోసారి భారీ పతనం..! కారణం ఏంటంటే..?

బంగారం ధరలు గత వారం రోజులుగా కుప్పకూలుతూనే ఉన్నాయి. రోజురోజుకి పడిపోతూ కొనుగోలుచేసేవారికి ఊరట కల్గిస్తున్నాయి. అయితే గోల్డ్ రేట్లు రానున్న రోజుల్లో మరింత తగ్గిపోతాయనే వార్తలు వస్తున్నాయి. దీనికి పలు కారణాలు బలంగా వినిపిస్తున్నాయి. ఆ వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. బంగారం, వెండి ధరలు గత కొద్ది రోజులుగా భారీగా పడిపోతూ వస్తోన్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం, పశ్చిమాసియాలో దారుణ పరిస్థితుల క్రమంలో కూడా ఊహించని విధంగా పసిడి ధరలు తగ్గడం చాలామంది పెట్టుబడిదారులను ఆయోమయంలో పడేస్తోంది. సాధారణంగా యుద్ధ పరిస్థితుల క్రమంలో ధరలు పెరుగుతాయి. కానీ ఈ సారి సీన్ రివర్స్ అవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. యుద్ధ సమయాల్లో పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తుల్లోకి తన డబ్బులను తరలిస్తారు. దీని వల్ల పసిడి ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఈ సారి చమురు ధరలు పెరగడం, యుద్ధ ప్రభావం క్రమంలో కొంతమంది పెట్టుబడిదారులు బంగారం, వెండిని విక్రయించడానికి ప్రేరేపించాయి.

**లాభాల బుకింగ్**

బంగారం ధరలు తగ్గడానికి లాభాల బుకింగ్ ఒక కారణంగా తెలుస్తోంది. ఇటీవల సంక్షోభం క్రమంలో బంగారం పెరగడం వల్ల చాలమంది పెట్టుబడిదారులు లాభాలు పొందారు. ఆ తర్వాత ముడి చమురు ధరలు పెరగడంపై స్టాక్ మార్కెట్లపై ఒత్తిడి పెరిగింది. దీంతో కొంతమంది ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల్లో కొంత భాగాన్ని విక్రయించి ఇతర చోట్ల నష్టాలను భర్తీ చేశారు. బంగారం ధరల తగ్గుదలకు ఇదొక కారణంగా చెప్పవచ్చు.

**డాలర్ బలపడటం**

ఇక డాలర్ బలపడటం కూడా గోల్డ్ రేట్లు కుప్పకూలడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. డాలర్ పెరిగినప్పుడు ఇతర కరెన్సీలను ఉపయోగించే కొనుగోలుదారులకు పసిడి మరింత ఖరీదు అవుతుంది. ఇక యూఎస్ ట్రెజరీ రాబడి పెరగడం వల్ల బంగారం వంటి రాబడి లేని ఆస్తుల ఆకర్షణను తగ్గిస్తుంది. ఇక ద్రవ్యోల్బణం పెరుగుతున్న క్రమంలో ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లలో కొతను ఆలస్య చేస్తోందనే అంచనాలు మరింత ఒత్తిడిని పెంచుతున్నాయి. దీంతో పసిడి ధరలపై దీని ప్రభావం పడుతుంది.

**సెంట్రల్ బ్యాంకుల సెంటిమెంట్**



ఇక ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ బంగారు నిల్వల్లో కొంత భాగాన్ని విక్రయించే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇది పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. మార్కెట్లలో ఒత్తిడి నెలకొన్నప్పుడు లిక్విడిటీని పెంచుకోవడానికి సెంట్రల్ బ్యాంకులు తమ గోల్డ్ నిల్వల్లో కొంత భాగాన్ని విక్రయించుకుంటూ ఉంటాయి. ఇది జరిగితే మార్కెట్ సరఫరా పెరుగుతోంది. డిమాండ్ బలంగా ఉన్నప్పటికీ ధరలపై ఒత్తిడి తెచ్చే అవకాముంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com